Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 161 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 2 - 1 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత.. మహిళలు అరెస్ట్




**ముంబై:** నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. 19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్ర పతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానా స్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

## రేషన్ కార్డుదారులకు శుభవార్త.. ఇక నుంచి అదనంగా..




**విజయవాడ, (రాజధాని వార్తలు):** రేషన్ దుకాణాల ద్వారా గురువారం నుంచి ప్రజలకు గోధుమపిండిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేయనుంది. ఈ మేరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పౌర సరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు, కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీ శా, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు ఢిల్లీ రావు. నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అదనంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని తెలిపారు. బియ్యం, పంచదారతో పాటు, గోధుమపిండి, జొన్నలు కూడా ఇస్తున్నామని వెల్లడించారు. ఇటీవల సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినప్పుడు ప్రజలకు నాణ్యమైన గోధుంపిండి తక్కువ ధరకు ఇవ్వాలని సూచించారని ప్రస్తావించారు. తమ ఉన్నతాధికారులు ఎఫ్‌సీఐతో కో ఆర్డినేట్ చేసుకుని 1850 టన్నుల గోధుమపిండి ప్రతి నెలా వచ్చేలా మాట్లాడారని తెలిపారు. మంచి ప్యాకింగ్‌తో చక్కీ గోధుమపిండిని ప్రజలకు కిలో రూ. 20లకే అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రతి శాంపిల్‌ను తమ క్వాలిటీ వింగ్ పరిశీలించిన తర్వాతే ప్యాకింగ్ చేయించారని చెప్పుకొచ్చారు. 17లక్షల కార్డు హెూల్డర్స్‌కు ఇచ్చేందుకు ఇప్పుడు స్టాకు ఉందని తెలిపారు. జిల్లా కేంద్రాలతో పాటు, ఆ తర్వాత ఇతర ప్రాంతాల్లో కూడా ఈ గోధుమ పిండి అందజేస్తామని వివరించారు. ఇప్పుడు ఆరు జిల్లాల్లో అమలు చేస్తున్నామని, వచ్చే నెల మరో రెండు జిల్లాల్లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఢిల్లీ రావు సూచించారు.

**హెల్తీ గోధుమపిండితో ఆరోగ్యం: కలెక్టర్ లక్ష్మీశా**

రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఈరోజు నుంచి చక్కీ గోధుమపిండి పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. పిల్లలు, వృద్ధులకు మంచి న్యూట్రిషన్ ఫుడ్‌గా ఇది బాగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. హెల్తీ గోధుమపిండితో ఆరోగ్యం కూడా బాగుంటుందని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు కొత్త సంవత్సర కానుక

**- 22ఎ జాబితా నుండి ఐదు రకాల భూముల తొలగింపు - మరో నాలుగు రకాల భూములపై త్వరలో నిర్ణయం - రెండు నెలల్లో ఫ్రీ హెూల్డ్ భూములపైనా నిర్ణయం - ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు చేస్తాం - ఈ ఏడాది భూ నామ సంవత్సరం మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్**

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ శాఖ కొత్త సంవత్సర కానుక నిచ్చింది. 22ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరంలో తొలి ఫైలుపై సంతకం చేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులకు, భూయజమానులకు ఉపశమనం కల్గించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశంతో గురువారం ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. మరో నాలుగు రకాల భూములపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశంలో చర్చించి వెనువెంటనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మాజీ, ప్రస్తుత సైనికోద్యోగులకు మరియు స్వాతంత్ర్య సమరయోధులకు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 18.06.1954 కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రయివేట్ పట్టా భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అదే విధంగా కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచితే ఆ కొంత భూమిని సబ్ డివిజన్ చేసి దాన్ని మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచి మిగిలిన



భూమినంతా కూడా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అయితే షరతులగల పట్టా భూములు, సర్వీసు ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుండి తొలగించినప్పటికీ రీ సర్వే సమయంలో మరలా 22ఎలో చేర్చిన చుక్కల భూములు, గతంలో 22ఎ జాబితా నుండి తొలగించని చుక్కల భూములపై వెనువెంటనే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాన్ని నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అయితే ఐదు రకాల భూములకు సంబంధించి దాదాపు ఎనిమిది రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రమున్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలని అన్నారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ లేదా 10(1) రిజిస్టర్.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.1.23 కోట్లు స్వాహా

**ప్రకాశం, (రాజధాని వార్తలు):** సైబర్ నేరగాళ్ల మోసాలకు అంతే లేకుండా పోతోంది. వివిధ రకాలుగా మోసాలకు పాల్పడుతూ ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులను కాజేస్తున్నారు. అందులో ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ ప్రజలను తీవ్రంగా వణికిస్తోంది. నేరాల్లో చిక్కుకున్నారని, అరెస్ట్ చేయబోతున్నామని ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. వారి మాటలు నమ్మి కోట్లల్లో డబ్బులు పోగొట్టుకున్న వారు అనేక మంది ఉన్నారు. తాజాగా ఇదే మోసంతో ఓ రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి నుంచి కోట్లు కొట్టేశారు కేటుగాళ్లు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఒత్తిడి తీసుకు రావడంతో సదరు రిటైర్డ్ ఉద్యోగి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాల్లోకి వెళితే... సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి నాగేశ్వరరావు కోటి 23 లక్షలు పోగొట్టుకున్నారు. నాగేశ్వరరావు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పని చేసి రిటైర్డ్ అయ్యారు. ఈ క్రమంలో నగదు హవాలా చేశావంటూ నాగేశ్వరరావును కేటుగాళ్లు బెదిరించారు. వారం రోజుల పాటు



డిజిటల్ అరెస్ట్ పేరుతో నాగేశ్వ రరావును ఇంట్లో నుంచి బయటకు రానివ్వకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. ఆయన నుంచి దాదాపు రూ. 1.23 కోట్ల నగదును వసూలు చేశారు. సైబర్ నేరగాళ్ళ ఒత్తిడి తట్టుకోలేక రిటైర్డ్ ఉద్యోగి మానసికంగా ఇబ్బంది పడ్డారు. చివరకు సైబర్ నేరగాళ్ల మోసం అర్థంకి పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కేసీఆర్‌కు నచ్చితే ఎంత?.. నచ్చకుంటే ఎంత? : మంత్రి ఆనం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం రాకతో రామ రాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిం దన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని...చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ. 10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం – 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని.. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో అనేక పార్టీలు మాటలు చెబుతూ కాలం గడిపారని మండిపడ్డ మంత్రి.. కూటమి ప్రభుత్వం వర్గీకరణపై చట్టమే చేసి, అమలు చేస్తుందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఒకే రోజు ఉద్యోగాలు కల్పించామని.. పోలీసు శాఖలో 5747 ఖాళీలని భర్తీ చేశామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 84 లక్షల టన్నుల చెత్తని వదిలేసి పోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆ చెత్తంతా తొలగిస్తోందన్నారు. ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, రూ.3వేల కోట్లతో నూతన రోడ్ల పనులు చేపట్టిందని అన్నారు. పారిశ్రామిక రంగంలో 23 కొత్త పాలసీలని తెచ్చామని.. ఒక్కో జిల్లాకి ఒక్కో పోర్టు వచ్చేలా ప్రణాళికలు చేసిందని తెలిపారు. వైజాగ్‌లో జరిగిన సమ్మిట్‌లో రూ.13,21,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విదేశీ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆశక్తి చూపుతున్నాయని తెలిపారు. ఆగమశాస్త్ర నియమాల మేరకు ఆలయాల్లో పండితులు పూజాదులు నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఆలయాల్లో చేసిన విధ్వంసం, అపచారాలని సరిచేశామన్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయాల నిర్వహణని వైశ్య ప్రముఖులకే అప్పగిస్తున్నామని తెలిపారు. ఆలయాలు ఎకో టెంపుల్ టూరిజం కేంద్రాలుగా మార్పు జరుగు తుందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం పని చేస్తుందని అన్నారు. 492 పురాతన ఆలయాల్లో రూ. 590 కోట్లతో పునఃనిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇళ్లులేని పేదలు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరుకి రేపటి నుంచి గ్రీవెన్స్ మొదలవుతుందన్నారు. సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టుల్లో 130 టిఎంసిల నీటిని నిల్వ చేశామని.. 7 లక్షల ఎకరాలకు సమృద్ధిగా నీరు అందిస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం కృష్ణపట్నం పోర్టుని తిరుపతి జిల్లాలో కలపాలని చూసిందన్నారు. కూటమి ప్రభుత్వం కృష్ణపట్నం పోర్టుతో పాటు వెంకటగిరిలో మూడు మండలాలను, గూడూరుని నెల్లూరు జిల్లాలో ఉంచిందని.. జిల్లాకి పూర్వ వైభవం తెస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రేమించి పెళ్లి చేసుకున్న జంటపై దారుణం



**ఏలూరు జిల్లా, (రాజధాని వార్తలు):** అందరి ప్రేమలు గెలుపుకు దారి తీయవు. కొందరు పోరాడి తమ ప్రేమను సాధించుకుంటే.. మరికొన్ని ప్రేమలు మాత్రం విషాదంగా ముగుస్తాయి. పెద్దలను కాదని ప్రేమించుకున్న జంటల పరిస్థితి ఒక్కోసారి దారుణంగా ఉంటుంది. యువతి కుటుంబ సభ్యులో లేదా యువకుడి ఫ్యామిలీ మెంబర్స్ వారి పట్ల దారుణంగా ప్రవర్తిస్తుంటారు. ఒక్కోసారి హత్య చేసేందుకు కూడా వెనకాడారు. ఇలాంటి ఘటనలు ఎన్నో చూశాం. అలాగే ప్రేమికుడిపై దాడి చేసి యువతిని తీసుకెళ్లిన సంఘటనలు అనేకం. ఏలూరు జిల్లాలో కూడా ఇలాంటిదే జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆ జంట పట్ల యువతి కుటుంబ సభ్యులు దారుణంగా ప్రవర్తించారు. ఏం జరిగిందంటే.. జిల్లాలోని ముసునూరు మండలం రమణక్కపేటలో దారుణం జరిగింది. కూతురిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడని యువకుడిని యువతి బంధువులు స్తంభానికి కట్టేశారు. గుడిలో ప్రేమించి పెళ్ళి చేసుకుని కొత్త కాపురం మొదలు పెట్టిన ప్రేమ జంటపై యువతి కుటుంబ సభ్యులు కర్రలు, రాళ్ళతో దాడి చేశారు. మండవల్లి మండలానికి చెందిన సాయిచంద్, దుర్గా గత ఎనిమిదేళ్ళుగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో ఆలయంలో ప్రేమ జంట వివాహం చేసుకుంది. ముసునూరు మండలంలో పోస్టల్ శాఖలో విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి పెళ్లి గురించి తెలిసిన యువతి బంధువులు.. దుర్గా, సాయి చంద్‌లపై ఒక్కసారిగా దాడి చేశారు. సాయి చంద్‌ను స్తంభానికి కట్టేసి కొట్టారు. ఆపై కూతురు దుర్గాను తీసుకుని యువతి కుటుంబ సభ్యులు, బంధువులు వెళ్లిపో యారు. సాయిచంద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కిడ్నాప్, దాడి సెక్షన్స్ క్రింద కేసు నమోదు చేశారు. దుర్గ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఫుల్లుగా తాగేశారు.. రికార్డ్ సృష్టించిన మందుబాబులు

**అమరావతి, (రాజధాని వార్తలు):** న్యూఇయర్ వేడుకల సందర్భంగా నిన్న (బుధవారం) మందుబాబులు అరుదైన రికార్డు సృష్టించారు. డిసెంబర్ 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. నిన్న ఒక్క రోజులో రూ. 172 కోట్ల విలువ కలిగిన మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పుకొచ్చారు. ఈ విక్రయాల్లో 2,20,719 కేసుల మద్యం, 95,026 కేసుల బీరు విక్రయించినట్లు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే రూ.60 కోట్లమేర ఎక్కువగా మద్యం తాగారు లిక్కర్ ప్రియులు. గత సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రూ.112 కోట్ల విలువ కలిగిన మద్యం మాత్రమే విక్రయించారు. 2024 డిసెంబర్ 31లో 1,26,128 మద్యం కేసులు, 68,754 బీర్ కేసులు మాత్రమే అమ్మకమయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ 31న అమ్మకాలు గత సంవత్సరం కంటే గణనీయంగా పెరిగాయని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఈ సంవత్సరం మద్యం వినియోగం పెరుగుదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో గణనీయమైన ఆదాయం లభించిందని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. మద్యపాన ప్రియుల వినియోగం, ప్రత్యేకంగా హాలీడే సీజన్, కొత్త సంవత్సర వేడుకలు, పార్టీలు వంటి సందర్భాల్లో పెరుగుతునట్లు అంచనా వేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో పబ్‌లు, బార్లు, రెస్టారెంట్లు, మార్కెట్లలో మద్యం వినియోగం సాధారణ కంటే ఎక్కువగా ఉందని తెలిపారు. జనవరి 1వ తేదీన కూడా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గత ఏడాదితో సరిపోల్చినప్పుడు ఈ ఏడాది ప్రారంభంలో కూడా మద్యం, బీరు అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని అధికారులు వివరించారు. మద్యపాన సరఫరా, మార్కెట్ డిమాండ్, వినియోగదారుల సంఖ్య, వేడుకల సీజన్ వంటి అంశాలు ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నాయని తెలిపారు. ఏపీలో ఈ రకమైన రికార్డు అమ్మకాలు, ఎక్సైజ్ శాఖకు గణనీయమైన ఆదాయం అందించిందని అధికారులు పేర్కొన్నారు. కాగా, మద్యపానంపై నియంత్రణలు, వయస్సు పరిమితులు, లైసెన్సింగ్ వంటి నియమాలను కూడా ఏపీ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోందని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.

# 2025లో కూటమి ప్రభుత్వ విజయాలు - సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ : శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ సిటీ, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం 2025వ సంవ త్సరంలో చేపట్టిన, సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ కార్యక్ర మాల విజయాలపై గాంధీనగర్ మున్సిపల్ స్కూల్ ప్రాంతం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం నందు నిర్వ హించిన పత్రికా విలేకరుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ 2025 సంవత్సరంలో అనేక విజయాలు సాధించిందని, తల్లికి వందనం రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందించారని, స్త్రీశక్తి ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం కల్పించారని, అన్నదాత సుఖీభవ 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జారీదన్నారు. దీపం-2 ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ. 2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేశారు, ఎన్టీఆర్ భరోసా పద్ధకంలో ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం చేశారని, ఏడాదిలో రూ. 33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు, మత్స్యకార భరోసా ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు నేతన్నలకు ఉచిత విద్యుత్ మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్ల సేవలో ఏడాదికి రూ.15,000 రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి, అన్నా క్యాంటిన్ 204 అన్నా క్యాంటిన్లు ఇప్పటి వరకు 4 కోట్ల భోజనాలు, గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం, 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు, ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు, పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు -నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం - మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ, మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం.

15,941 టీచర్ పోస్టుల భర్తీ, 5,757 కానిస్టే బుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ. 12,500కు స్టైఫండ్ పెంపు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు - బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు, దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతీ నెల 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. డోర్ టు డోర్ కలెక్షన్, రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం, కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు, సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు, 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్, విశాఖ ఐటీ హబ్, గూగుల్ - రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్ని జెంట్‌కు శంకుస్థాపన, క్వాంటం వ్యాలీకి తొలి అడుగు, అమరా వతి పనులు వేగవంతం, తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు, విశాఖలో యోగాంధ్ర నిర్వహణ, కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్, పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు, గాడిలో పంచాయతీరాజ్ వ్యవస్థ. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం, రాష్ట్ర మంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం, అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్, పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల, 95 సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ, రాష్ట్రానికి కుంకీ ఏనుగులు. ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు.

రూ.3,050 కోట్లతో ప్రాజెక్ట్‌కు రూపకల్పన, 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యం., 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ - చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగునీరు, సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు, పోలవరం పనుల్లో పురోగతి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు- వేగంగా వెలిగొండ పనులు, రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ, మార్కెట్ ఇంటర్వెన్షన్ - పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం పెరిగిన మూలధన వ్యయం, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు, రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు, నాలా చట్టం రద్దు, ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి, గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ, విద్యా వ్యవస్థలో పెనుమా ర్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు, 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా 'ముస్తాబు' కార్యక్రమం, గాడిన పడిన విద్యుత్ రంగం - ట్రూ డౌన్‌కు అంకురార్పణ. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా కార్యాచరణ... ప్రస్తుతం ఉన్న యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు, క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ - బీసీలకు రూ.20 వేల అదనపు సాయం, తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టాం, ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి, పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి దక్కిన చోటు- విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు, కేంద్రంతో సమన్వయం, దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, మోదీ సహకారం, రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు - స్టీల్ ప్లాంట్‌కు రూ. 11440 కోట్లతో కేంద్ర ఊతం, లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

## నాలుగో విడత భూముల రీసర్వే ప్రక్రియ జనవరి 2వ తేదీ నుంచి మొదలు కానుంది

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టులో జిల్లా నందు 93 గ్రామాలు ఎంపిక చేసినారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ నుండి 26 గ్రామాలు, కావలి రెవెన్యూ డివిజన్ నుండి 26 గ్రామాలు, గూడూరు రెవెన్యూ డివిజన్ నుండి 14 గ్రామాలు, నెల్లూరు రెవెన్యూ డివిజన్ నుండి 27 గ్రామాలు మొత్తము కలిపి 93 గ్రామాలలో విస్తీర్ణము 3,57,270.62 ఎకరములు రీసర్వే చేయనున్నారు. కావున అందరి రైతులు రీసర్వేలో పాల్గొనవలసినదిగా జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ యం. వెంకటేశ్వర్లు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వై.నాగశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సిఎస్ విజయానంద్‌కు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు





**అమరావతి, (రాజధాని వార్తలు):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచివాలయంలో పలువురు అఖిల భారత సర్వీసుల ఉన్నతాధికారులు, వివిధ శాఖాధి పతులు, సచివాలయం, ఇతర విభాగాల అధికారులు ఉద్యోగులు,పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రధానంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, ముఖ్య కార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, జె.శ్యామల రావు, జయలక్ష్మి, కేఎస్ విశ్వనాథన్, డైరెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ, తదితర ముఖ్య కార్యదర్శులు, కలక్టర్లు, జెసిలు, వివిధ శాఖాధిపతులు, సచివాలయ ఉద్యోగుల సంఘం ఇతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

## నూతన సాంకేతికతను ఉద్యోగులు అలవర్చుకుంటే మెరుగైన ఫలితాలు

### - మారుతున్న కాలంతోపాటు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి : కే.ఎస్.విశ్వనాథన్









**విజయవాడ, (రాజధాని వార్తలు):** సమయం ఆదాతో పాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ తెలిపారు. స్థానిక పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్‌లో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్.విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకులు కే.విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన కృత్రిమ మేథ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీలాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతో పాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు. ప్రెస్ రిలీజ్‌లకే పరిమితం కాకుండా, కొత్త ప్రచార పద్ధతులను అవలంబించాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లడం వల్ల శాఖ మరింత బలోపేతమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్య సాధనకు చేరువ కాగలమన్నారు. శాఖలో సిబ్బంది కొరత ఉన్నా, కొత్త జిల్లాలు ఏర్పడటంతో పని భారం పెరిగినా అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితోనే విజయవంతంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమని సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్, పత్రికా విభాగాలలో 2025 లో జరిగిన పనులను సమీక్షించారు. మిమ్స్ సెక్షన్‌లోని ఆన్లైన్ డైజెస్ట్, క్లిప్పింగ్స్, డిస్ట్రిక్ట్ ప్రతికూల క్లిప్పింగ్స్, ప్రతిరోజూ పత్రికల పీడీఎఫ్‌లు డైరెక్టర్‌కు వాట్సాప్ ద్వారా పంపటం జరుగుతోంది. మిమ్స్ కేటలాగ్ నిర్వహణ బాగా చేస్తున్నట్లు అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ రెడ్డి, ట్రాన్సలేటర్ శ్రీరాములు మిగతా సిబ్బందిని అభినందించారు. సమాచార శాఖలో లేటెస్ట్ టెక్నాలజీతో సమాచార వ్యవస్థను అనుసంధానించి పటిష్టం చేయాలని డైరెక్టర్ సూచన చేశారు. సిబ్బందికి శిక్షణ ఇచ్చి రోజువారీ పనులు సులభతరం చేసి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ, కార్యక్రమాల సమాచారాన్ని త్వరగా ప్రజలకు అందిచేందుకు కృషి చేయాలని డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ సూచించారు. అలాగే ఇంజనీరింగ్ సెక్షన్‌లో టెక్నాలజీని అప్గ్రేడ్ చేసి శాఖను మరింత సమర్థవంతంగా నడపాలని డైరెక్టర్ అభిప్రాయపడ్డారు. సిబ్బందికి స్కిల్ డెవలప్మెంట్ చేయాల్సిన అవసరాన్ని చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూదన్ డైరెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి. కిరణ్ కుమార్, ఐ. సూర్యచంద్రరావు, సీఐఈ ఓ. మధుసూధన, ఆర్ఐఈ డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి.పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి.రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, కే.తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి.సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార పౌరసంబంధాల శాఖపై సమీక్ష జరిపిన డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్



**అమరావతి, (రాజధాని వార్తలు):** సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ న్యూ ఇయర్ సందర్భంగా సిబ్బందితో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్, పత్రికా విభాగాలలో 2025 లో జరిగిన పనులను సమీక్షించారు. మిమ్స్ సెక్షన్‌లోని ఆన్లైన్ డైజెస్ట్, క్లిప్పింగ్స్, డిస్ట్రిక్ట్ ప్రతికూల క్లిప్పింగ్స్, ప్రతిరోజూ పత్రికల పీడీఎఫ్‌లు డైరెక్టర్‌కు వాట్సాప్ ద్వారా పంపటం జరుగుతోంది. మిమ్స్ కేటలాగ్ నిర్వహణ బాగా చేస్తున్నట్లు అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ రెడ్డి, ట్రాన్సలేటర్ శ్రీరాములు మిగతా సిబ్బందిని అభినందించారు. సమాచార శాఖలో లేటెస్ట్ టెక్నాలజీ తో సమాచార వ్యవస్థను అనుసంధానించి పటిష్టం చేయాలని డైరెక్టర్ సూచన చేశారు. సిబ్బందికి శిక్షణ ఇచ్చి రోజువారీ పనులు సులభతరం చేసి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ, కార్యక్రమాల సమాచారాన్ని త్వరగా ప్రజలకు అందిచేందుకు కృషి చేయాలని డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ సూచించారు. అలాగే ఇంజనీరింగ్ సెక్షన్‌లో టెక్నాలజీని అప్గ్రేడ్ చేసి శాఖను మరింత సమర్థవంతంగా నడపాలని డైరెక్టర్ అభిప్రాయపడ్డారు. సిబ్బందికి స్కిల్ డెవలప్మెంట్ చేయాల్సిన అవసరాన్ని చీఫ్ ఇనార్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూదన్ డైరెక్టర్ ను కోరారు.

## అన్నవరం శ్రీ వీర సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో హుండీ లెక్కింపు






**అన్నవరం, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు బుధవారం నిత్య కళ్యాణ మంటపంలో జరిగింది. గత 36 రోజులకు గాను శ్రీ స్వామివారి హుండీ ఆదాయం రూ 1,91,93000/- (ఒక కోటి తొంబై ఒక్క లక్షల తొంబై మూడు వేలు) నగదు, 13.800, గ్రాముల బంగారం, 825, గ్రాముల వెండి, కానుకలుగా వచ్చాయి. ఇతర విదేశీ కరెన్సీ యూఎస్ డాలర్లు. 293 సెంట్రల్ బ్యాంక్ డెహ్రాడూన్. 1 యూఏఈ డాలర్. 20 సింగపూర్ డాలర్. 56 సౌదీ రియాద్. 20 ఆస్ట్రేలియా డాలర్. 20 కువైట్ డాలర్...2 ఇంగ్లాండ్ ఫౌండ్...15 మలేషియా డాలర్...43 జ్లోటీ...1700 సౌత్ ఆఫ్రికా రేండ్.500 ఈ రకంగా విదేశీ కరెన్సీ వచ్చింది. ఈ లెక్కింపు చైర్మన్ ఐవీ రోహిత్, ఈవో వేంద్ర త్రినాథరావు, అధికారులు, వ్రత పురోహితులు, నాయీ బ్రాహ్మణులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన

**- రాష్ట్రంలో ఒక రోజు ముందుగానే నూతన సంవత్సర శోభ - ఇంటింటా పింఛన్ల పంపిణీతో పేదల కళ్లలో ఆనందం - ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమాన్ని వదిలి పెట్టలేదు - కార్యకర్తలే పార్టీకి బలం - ఏఎస్‌పేటలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్‌పేట మండల కేంద్రంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాలు, కార్యకర్తలకు అవార్డుల అందజేత కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఏఎస్‌పేటకు చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి, మంత్రి తదితరులు నాయబ్ రసూల్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పూల ఛద్దర్ కప్పి స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గా సమీపంలో అర్హులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి పింఛన్లు అందజేశారు. అనంతరం సచివాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన విలేజ్ క్లినిక్‌ను, జల్ జీవన్ మిషన్ నీటి పథకం, సీసీ రోడ్లు, కస్తూర్బా గాంధీ పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదులు, ల్యాబ్ ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం స్థానిక కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యకర్తల సన్మానం, ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏఎస్‌పేటలో కొత్త సంవత్సరం ఒక రోజు ముందుగానే వచ్చిందని, పింఛన్ల పంపిణీతో ప్రజల ముఖాల్లో సంతోషం కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 68 లక్షల మంది పింఛనుదారులకు రూ.50 వేల కోట్లు పెన్షన్ల కోసం వ్యయం చేశారని, నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు కేవలం పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో అనుభవజ్ఞులైన మంత్రి ఆనం రామనారాయణ రెడి రూ.4.5 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. నారా చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రానికి సీఎంగా ఉండటం అందరి అదృష్టమని చెప్పారు. ఈ ఏడాది చివరి రోజు నాయబ్ రసూల్ దర్గాను సందర్శించుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. గత 10 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన వాటిని ఇప్పుడు పూర్తి చేయడం చూస్తే.. గత ప్రభుత్వం ఏం చేయలేదనది అర్థం అవుతోందని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా కష్టపడి పనిచేసిన నాయకులను, కార్య కర్తలను గుర్తించి సన్మానించుకోవడం తెలుగుదేశం పార్టీలోనే సాధ్యమని అన్నారు. అవార్డులు రాని వారు బాధపడాల్సిన పనిలేదని, వారి సేవలను కూడా పార్టీ తగిన విధంగా గుర్తిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ అవకాశం వస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, మాతో సహా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే పార్టీకి ఎలాంటి ఢోకా ఉండదన్నారు. జిల్లాకు మంచి పార్టీ అధ్యక్షులు వచ్చారని, జిల్లాలో అన్ని వర్గాలకు సుపరిచితులైన బీద రవిచంద్ర సారధ్యంలో పార్టీ బలోపేతానికి అందరం కృషి చేద్దామన్నారు. 2026 నూతన సంవత్సరం నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆకాంక్షించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఒకటో తేదీ నూతన సంవత్సరం కావడంతో రాష్ట్రమంతా ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ ప్రారంభించామన్నారు. నెల్లూరు జిల్లాలో 3,03,465 మందికి రూ. 133.59 కోట్లతో పింఛన్లు పంపిణీ చేస్తుండగా.. ఇప్పటివరకు జిల్లాలో 86 శాతానికి పైగా పూర్తయినట్లు చెప్పారు. పేదల సంక్షేమ కార్యక్రమాలే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని అన్నారు. తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు 15 వేల చొప్పున రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశారని, మత్స్యకార సేవలో కింద ఏడాదికి 20 వేలు అందజేస్తున్నారన్నారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, ఇప్పటివరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం చేశారన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రకటించారని, దివ్యాంగులు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు... రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ చేశారని, ఇలాంటి ప్రభుత్వం మరొకటి లేదని చెప్పారు.

జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఘోరంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నారని అన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడేస్థాయికి తీసుకువచ్చారన్నారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ఈ 18 నెలల కాలం పూర్తి అయిందన్నారు. ప్రతిపక్షం తప్పుడు ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో పావని, పార్టీ కోశాధికారి కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, టీడీపీ మండలాధ్యక్షులు రమేష్ నాయుడు, సీనియర్ నాయకులు గిరినాయుడు, జిలాని, నారసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి రెడ్డి, మాల్యాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# "రైతుల పేరిట దోపిడీ దుర్మార్గం" : కాకాణి






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, ఇస్కపాళెం గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. మాజీ మంత్రి కాకాణి నివాసానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసి, ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. తనను కలిసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేసిన కాకాణి. కూటమి పాలనలో అవినీతి తప్ప, అభివృద్ధి కనిపించడం లేదు. సర్వేపల్లిలో దోపిడీ సర్వసాధారణమైపోయింది. సోమిరెడ్డిలాంటి సంస్కారహీనుడి పేరు ఉచ్ఛరించాలంటేనే అసహ్యం కలుగుతుంది. తెలుగుదేశం శాసనసభ్యులకు ప్రజాబలం లేకపోవడంతో పోలీసులపై ఆధారపడుతున్నారు. ఇరిగేషన్ పనులలో రైతులను అడ్డుపెట్టుకొని, 19 కోట్ల దోపిడీ బట్టబయలు కావడంతో రైతులు ఛీ కొడుతున్నారు. ప్రభుత్వ, ప్రజల ఆస్తులతో పాటు, రైల్వే శాఖకు చెందిన ఆస్తులకు కూడా రక్షణ కరువైంది. రైతులకు అందాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం రైతులు గమనిస్తున్నారు. బిరుదవోలు వేణుగోపాల్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన కాకాణి. రైతులకు యూరియా అందక, గిట్టుబాటు ధర లేక నానా అవస్థలు పడుతున్నారు. రైతులకు అందాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోవడాన్ని గమనించిన రైతులు, రేపటి రోజు వాతలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఇరిగేషన్ పనులలో ఇప్పటికే 100 కోట్ల దోపిడీకి పాల్పడి, మోంథా తుఫాను పేరిట మరో 19 కోట్ల 70 లక్షల రూపాయల దోపిడీకి తెరలేపారు. సోమిరెడ్డి నోరు తెరిస్తే కంపు తప్ప, మరొకటి వినిపించడం లేదు. కాకుటూరు శివాలయ భూములను సోమిరెడ్డి అమ్ముకోడాన్ని భక్తులు తట్టుకోలేకపోతున్నారు. కృష్ణపట్నం వేణుగోపాల స్వామి దేవస్థానంలో కమిషన్లకు కక్కుర్తిపడి, 3 కోట్ల రూపాయల టెండర్లను సోమిరెడ్డి అడ్డుకొని, అభివృద్ధి నిరోధకుడిగా మారాడు. కృష్ణపట్నం పామాయిల్ ట్యాంకర్ల అసోసియేషన్ నుండి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ, కోట్లు కొల్లగొడుతున్నారు. ప్రభుత్వ భూములు, పట్టా భూములలో అక్రమ గ్రావెల్ దందా చాలక, రైల్వే భూములలో కూడా అక్రమ గ్రావెల్ తరలింపును యథేచ్ఛగా కొనసాగించి, సొమ్ము చేసుకుంటున్నారు. ఉద్యోగుల బదిలీల పేరిట ప్రతిదానికి రేటు నిర్ణయించి, వసూళ్లకు పాల్పడుతున్నారు. గ్రావెల్, మట్టి, ఇసుక లాంటి సహజ వనరులను యథేచ్ఛగా కొల్లగొట్టారు. పొదలకూరు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా లేఔట్ యజమానుల దగ్గర ముడుపులు మెక్కి, మరలా నీతులు వర్ణిస్తున్నారు. ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు దేవాలయ భూములతో పాటు, రైల్వే ఆస్తులకు కూడా సర్వేపల్లిలో రక్షణ లేకుండా పోయింది. గొలగమూడి దగ్గర సంత ఏర్పాటు చేసి నెలకు 5లక్షలు దోచుకుంటూ, గోవధను ప్రోత్సహిస్తున్నారు. పోలీసులు గతంలో ఎవరి ప్రోద్బలం లేకుండా, చిన్నాచితక కేసులు పెడితే, తానేదో ధీరుడిలాగా ఎదుర్కొన్నట్లు మాట్లాడుతున్నాడు. గతంలో పాల్పడిన అవినీతిపై మా ప్రభుత్వ హయాంలో దృష్టి సారించి ఉంటే, జైళ్లకే పరిమితమై ఉండేవాడు. ప్రభుత్వం మారిన వెంటనే, నేడు పాల్పడుతున్న అవినీతి, అక్రమాలకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకుంటామో ప్రజలే చూస్తారు. సోమిరెడ్డి పాల్పడుతున్న అవినీతి, అక్రమాలకు శేష జీవితాన్ని భవిష్యత్తులో జైలులో గడపాల్సిందే! సోమిరెడ్డిలాంటి అవినీతి పరులను లెక్కచేయకుండా, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం.

# మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బాల సుధాకర్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మర్యాదపూర్వకంగా ఒంగోలు ఎంపీ మాగుంటి శ్రీనివాసులు రెడ్డిని కలిసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బాల సుధాకర్.

# వినూత్న రీతిలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సోమా పద్మా రత్నం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం ప్రముఖ చిత్రకారుడు తెలుగు పండిట్ సోమా పద్మా రత్నం నూతన సంవత్సరం సందర్భంగా బియ్యం గింజలు. శనగ గింజల పై హ్యాపీ న్యూ ఇయర్ లెటర్స్ పాయింట్ పై అద్భుతంగా వేశారు ఈ సందర్భంగా చిత్రకారుడు సోమా మాట్లాడుతూ నా ప్రయాణం 9 ఏళ్ల కాలంలో దాదాపుగా 2000 చిత్రాలకు పైగా వేసి సమా జంలోనే ప్రముఖులకు జాతీయ అంతర్జాతీయ దినోత్సవం సంబంధించిన చిత్రాలను ఆకులు. పండ్లు. పప్పు. కాదేది చిత్రాలకు అద్భుతంగా వేసి దాదాపుగా ప్రతి సాధనాల పైన పెద్ద చిత్రాలను చిన్న చిత్రాలను గీస్తూ పత్రికలలో ప్రచురణ కాబడుతూ చిత్రకళను దిగ్విజయంగా పూర్తి చేస్తూ 2025 వ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2026వ సంవత్సరానికి శుభాకాంక్షలు తెలుపుతూ 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరములలోకి అడుగు పెడుతూ నన్ను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్లు మీ సోమా పద్మా రత్నం.

నూతన సంవత్సర సందర్భంగా బియ్యం గింజలపై సెనగ




గింజలపై హ్యాపీ న్యూ ఇయర్ లెటర్స్ పాయింట్ రాయడం జరిగింది సోమ పద్మ రత్నం.

# సంపాదకీయం

## కొత్త సంవత్సరమూ పాత ఆలోచనలూ

ఇవాళే కొత్త సంవత్సరం వచ్చింది. అర్ధరాత్రి నుంచే శుభాకాంక్షల మెసేజీలు వెల్లువెత్తాయి. కొత్త సంవత్సరపు తొలిపొద్దు పొడవగానే నా జీవితంలో క్రాంతి రావాలని, నా ఆలోచనలు మారాకు వేసి, మరిన్ని మార్పులకు స్వాగతం పలకాలనీ వారంతా అభిలషించారు. తెల్ల వారింది. పాత సంవత్సరంలో ఆఖరి రోజున చేసినట్లుగానే- ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ చెంచా తేనె, చిటికెడు దాల్చిన చెక్క పొడి, పసుపు, మెంతులు వేసుకుని తాగాను. అచ్చం నిన్నటిలాగే హార్లిక్స్ సేవనం, మార్నింగ్ వాక్, కాస్త స్ట్రెచింగ్ ఎక్సర్‌సైజులు, స్నానం, అల్పాహారం, పడక్కుర్చీలో నడుం వాల్చి, లోకపు తీరు గురించి ఆలోచనలో పడడం... అంతా సేమ్ టు సేమ్! మార్పెక్కడుంది? క్యాలెండరులో మరో పేజీ చిరిగింది అనేవారు పాతకాలపు కథల్లో. ఈ రోజుల్లో గోడలకు క్యాలెండర్లు లేవు. సెల్‌ఫోన్‌లోనే డేటు చూస్తాం. అది తనంతట తనే మార్చేసుకుంటుంది. చించే, ఆలోచించే పని మనకు పెట్టదు. మరి పెనుమార్పు వచ్చేస్తుందని ఆకాంక్షించిన నా బంధుమిత్రుల మాటేమిటి? ఇంతకీ ఈ మార్పు వున్నట్టా? మరి లేనట్టా? ప్రబంధ నాయిక నడుముకు వచ్చిన సమస్యే మనకూ వచ్చినట్లుగా వుంది. గ్రీకు తత్త్వవేత్త హెరాక్లిటస్ అంటాడు- 'ఒకే నదిలో రెండుసార్లు కాలు పెట్టలేవు' అని. అంటే మొదటిసారి కాలు పెట్టి, బయటకు తీసి, మళ్లీ పెట్టే లోపున పాత నీరు వెళ్లిపోతుంది. కొత్త నీరు వచ్చేస్తుందని అర్థం. చూడడానికి పాత నీరులాగే అనిపిస్తుంది కానీ, నిజానికి అది కొత్త నీరు. దానికీ, దీనికీ లింకు ఉంది కానీ, దేని అస్తిత్వం దానిదే. రెండూ ఒకలాంటివి కావు. 1940-60ల మధ్య కాలంలో పుట్టిన వారికున్న అడ్వాంటేజీ ఏమిటంటే... వాళ్లు కనీసం ఆరు వేర్వేరు దశాబ్దాలు, రెండు వేర్వేరు శతాబ్దాలు, రెండు వేర్వేరు సహస్రాబ్దాలను చూశారు. కాలచక్రపు తానులో ఈ ఆరు దశాబ్దాల కాలాన్ని ఒక కట్‌పీస్‌గా తీసి చూస్తే దీనిలో ఉన్నంత వరకు వైవిధ్యం తక్కిన ఏ ఆరు దశాబ్దాల కట్‌పీస్‌లోనూ కనబడదు. ఏం మార్పు! ఏం మార్పు!! పక్కూరికి ఫోన్ చేసినా, గొంతు చించుకోవలసిన కాలం నుంచి, సప్త సముద్రాల అవతల ఉన్న వారిని కూడా వాట్సాప్ దివ్యదృష్టితో చూసి, పలకరించగలిగే సౌకర్యాన్ని సామాన్యుడికి కల్పించిన కాలమిది. 'సినిమా చూడడమంటే థియేటర్‌కు వెళ్లాలి, తెరపై బొమ్మ పడాలి. రీల్ కట్ అయితే ఉస్సూరుస్సూరనాలి' అనే స్టేజీ నుంచి అరచేతిలో అంజనం వేసినంత సులభంగా సెల్‌ఫోన్‌లో సినిమాలు చూసేస్తున్న కాలమిది. వినైల్ గ్రామ్‌ఫోన్ రికార్డుల నుంచి ఆన్‌లైన్ సంగీతం వరకు- ఉత్తరాలు రాయడం దగ్గర్నుంచి, ఈమెయిల్, వాట్సాప్‌ల వరకూ- రేడియోలో క్రికెట్ మ్యాచ్ వ్యాఖ్యానాన్ని వినడం నుంచి 3డి, హెచ్ టీవీల్లో ఆటను కళ్లారా చూడడం వరకు. అంతేనా, వీడియో క్యాసెట్‌ల నుంచి ఓటీటీలో చిత్రాలు చూడడం వరకు- పంచ్ కార్డులు, ఫ్లాపీ డిస్కులను ఉపయోగించడం నుంచి గిగాబైట్, మెగాబైట్‌లతో స్మార్ట్‌ఫోన్‌ల వరకు- సైకిళ్ల నుంచి మోటారు సైకిళ్లు, పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ కార్ల వరకు సామాన్యులూ ఎదిగారు. ఒకప్పటి ప్రాణాంతకమైన అంటు రోగాలు ఇప్పుడు అదుపులోకి వచ్చేశాయి. మార్పులో ఇదొక పార్శ్వమైతే, మరొక పార్శ్వం కూడా వుంది. అది- తను తినడానికి ముందు మనిషి ఇతరుల ఆకలి గురించి ఆలోచించిన కాలం, ఇరుకిళ్లలో ఉంటూనే ఉమ్మడి కుటుంబాన్ని నిలబెట్టాలని తాపత్రయపడిన కాలం, డిగ్రీలతోనే పాండిత్యాన్ని, జీతంతోనే మనిషి విలువను కొలవని కాలం, గూగులమ్మ లేకుండానే జ్ఞానాన్ని సంపాదించిన కాలం, క్యాలిక్యులేటర్ లేకుండా లెక్కలు చేయగలిగిన కాలం, మొబైల్ చూడకుండా ఫోన్ నెంబర్లు గుర్తు పెట్టుకున్న కాలం, జీపీఎస్ లేకుండా గమ్యాలకు చేరిన కాలం, రీల్స్ ద్వారా కాకుండా మనుషుల ముఖతః జోకులు విన్న కాలం, ఏసీలు లేకుండా ఫ్యాన్లతోనూ, చెట్లనీడన కాలక్షేపం చేసిన కాలం, మినరల్ వాటర్, విటమిన్ సప్లిమెంట్లు అవసరం పడని కాలం, స్విగ్గీవాడు సమయానికి చేరకపోతే ముద్దకు నోచుకోలేమని భయపడని కాలం, ఆరేళ్ల వరకు బడి భయం లేకుండా, బాల్యమంటే ఆటలాడుకోవడమే అని నమ్మిన కాలం, రోగమొస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి జేబులు గుల్ల చేసుకోవలసి వస్తుందని భయపడని కాలం, వ్యాయామానికి ప్రత్యేకంగా జిమ్‌లకు వెళ్లవలసిన అవసరం పడని, ఒళ్లు తగ్గడానికి ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్‌ల అగత్యం పడని కాలం! ఇలా చెప్తూపోతే... పాత తరం వాళ్లు ఔనౌనంటూ తల ఊపుతారు, కొత్తతరం వాళ్లు విసుక్కుంటారు. ఏ తరానికి ఆ తరం తమది మరే ఇతర తరంతోనూ పోల్చడానికి వీల్లేని ప్రత్యేకమైన తరం అనుకుంటుంది. షేక్స్‌పియర్ చెప్పినట్లుగా, అసలు సమస్య అక్కడే ఉంది! ప్రతి తరం ఒకే రకమైన బలహీనతతో బాధ పడుతుంది. తాము మెచ్చిన ఘంటసాల లేదా బాలూ పాట తర్వాత వచ్చిన సినిమా పాటలన్నీ భ్రష్టుపట్టిపోయాయని, తాము మెచ్చిన యద్దనపూడి లేదా యండమూరి తర్వాత వచ్చిన సాహిత్యమంతా చదవనక్కరలేని చెత్త అనీ, తామభిమానించిన రాజకీయ నాయకుల తర్వాత వచ్చిన వారందరూ చేతకాని వారనీ- ఇలా! మనసెప్పుడూ... అవే పాత 'మంచి' రోజుల కోసం, పాత 'శ్రావ్యమైన' పాటల కోసం, పాత 'ప్రయోజనకరమైన' సాహిత్యం కోసం, పాత 'రుచికరమైన' వంటకాల కోసం వెంపర్లాడుతుంది, ఆరాటపడుతుంది. తప్పనిసరి పరిస్థితుల్లో కొత్తకి మారాల్సి వచ్చినప్పుడు కూడా పాతది కంటిన్యూ అయితే బాగుణ్ణనిపిస్తుంది. సెల్‌ఫోన్‌లో యాప్ తనను అప్‌డేట్ చేసుకోమన్నప్పుడు, లాప్‌టాప్ కొత్త వెర్షన్ డౌన్‌లోడ్ చేసుకోమని, లేకపోతే అడుగు ముందుకు పడనివ్వనని మొరాయిస్తున్నప్పుడు చికాకేస్తుంది. ఎందుకంటే కొత్త ఫార్మాట్ అనగానే పాత ఐకాన్లన్నీ ఎడమ నుంచి కుడికీ, కుడి నుంచి ఎడమకూ, పై నుంచి కిందకూ, కింది నుంచి పైకి మారడమే కాదు- రంగులూ, పేర్లూ కూడా మార్చేసుకుంటాయి.

# 29వ వార్డు ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అంగటి శ్రావణ్ కుమార్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతి నెల సచివాలయం ఉద్యోగులతో పంపిణీ చేయిస్తున్న "ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమం"లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు 29వ వార్డులో సచివాలయం ఉద్యోగులతో కలిసి ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో 29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్ మరియు 29వ వార్డు జనసేన నాయకులు ప్రతి ఏరియాల్లో పేదలకు ఇచ్చే ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి నేరుగా వెళ్లి ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఒక్క రోజు ముందుగానే ఫించన్లు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఫించన్‌దారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, 29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్, 29వ వార్డు జనసేన నాయకులు యాకల మురళి కృష్ణ, పీరుబాబు, ఒమ్మి సాయి, పిల్లా శ్రీనివాస్, నడుపురి రాజు, శోభా, ఝాన్సీ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి సర్కార్ పాలన : డాక్టర్ కందుల నాగరాజు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి సర్కార్ పాలన విజయవంతంగా కొనసాగుతుం దని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు. 32వ వార్డు అల్లపురం ప్రాంతంలో ఆయన వృద్ధులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం అందరికీ పెన్షన్లను అందజేస్తుందని చెప్పారు. ప్రజల మంచి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతుందని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో కంటే నేటి కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజల స్వేచ్ఛగా బ్రతుకుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా వాళ్ళని అణగదొక్కే ప్రయత్నాలు చేశారని తెలిపారు. పరిధిలు, పరిమితులు నిర్దేశించి ప్రజల గొంతు నొక్కారని ఆరోపించారు. కూటమి సర్కార్ ప్రభుత్వం రావడంతో ప్రజలకు స్వేఛ లభించిందన్నారు. విశాఖ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ 32వ వార్డు అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తుందని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బుజ్జి, కృష్ణ, వై.ఆదిబాబు,



కే.అప్పారావు, లలిత కుమారి (డబ్ల్యుడబ్ల్యుఎస్), ఇన్చార్జ్ అడ్మిన్ కృష్ణ కుమార్ యాదవ్, పి.నేలబాబు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రారంభం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ నుండి వచ్చిన ఎన్నికల పరిశీలకుడు దేన్నీస్ థామస్ మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం పార్ల మెంటరీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నికలు జనవరి 26వ తేదీన జరుగుతుం దని, జనవరి 7 నుండి అధ్యక్ష ఎన్నికకు జిల్లా పార్టీ కార్యాలయంలో దరఖాస్తు స్వీకరణ ఉంటుందని ఆంధ్రప్ర దేశ్ యూత్ కాంగ్రెస్ అబ్జర్వర్, ఉత్తరాంధ్ర జోనల్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ దేన్నీస్ థామస్ కుమార్ తెలిపారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల దృష్ట్యా బుధవా రం సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువతకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల కోసం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు వయసు కలిగిన యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవా లని కోరారు. అర్హులైన వారం దరూ కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం తీసుకొని, పార్టీ బలోపేతానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించాలని ప్రియాంక పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శివ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాండవ గాయత్రి, యూత్ కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ భారత్, సీనియర్ నాయకుడు కస్తూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి చేతుల మీదుగా న్యూ ఇయర్ కేక్ కటింగ్ చేయడం జరిగింది. అలాగే అసోసియేషన్ సభ్యులందరికీ ఆయన చేతుల మీదుగా స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో అనుక్షణం నిమగ్నమై పనిచేసే పోలీసులతో పాటు పాత్రికేయులు కూడా భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నగరంలో గల పాత్రికేయులు అందరికీ, నగర ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దాడి రవికుమార్, సతీష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యవర్గ సభ్యులు భానుజి, ఎమ్మెస్సార్



ప్రసాద్, పొట్నూరు వాసు, నల్ల రాము, బండి శివరాం, గిరిబాబు, సభ్యులు చినబాబు, శ్రీనివాసరావు, భాగ్యరాజ్, లక్ష్మి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కాకినాడ అపోలోలో అవయవదానంతో మేడపాటి పద్మజ మరెంతో మందికి ప్రాణదాత



**కాకినాడ, (రాజధాని వార్తలు):** వెస్ట్ గోదావరి జిల్లా పెనుగొండకు చెందిన మేడపాటి పద్మజ (44) శారీరక అస్వస్థతతో రావులపాలెంలో చికిత్స కోసం వెళ్ళగా, అత్యవసర పరిస్థితుల్లో మెదడుకు రక్తప్రసరణ ఆగిపోవడంతో కుటుంబ సభ్యులు ఆమెను కాకినాడ అపోలో హాస్పిటల్స్‌కు తరలించారు. అక్కడ ఎమర్జెన్సీ విభాగంలో న్యూరో ఫిజిషన్ డాక్టర్ శివరామ గాంధీ, న్యూరో సర్జన్ డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్ పరిశీలించి సిటి స్కాన్ చేయగా మెదడుకు రక్త ప్రసరణ పూర్తిగా నిలిచిపోయినట్లు నిర్ధారించారు. వెంటిలేటర్‌పై మూడు రోజులపాటు పరిశీలించిన అనంతరం పద్మజను బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించారు. ఈ సమాచారం తెలియజేయగా, ఆమె కుటుంబ సభ్యులు మహత్తరమైన నిర్ణయంగా అవయవ దానానికి ముందుకు రావడంతో, అపోలో యాజమాన్యం జీవన్దాన్ అధికారులకు సమాచారం అందించింది. అనంతరం జీవన్దాన్ చైర్మన్ డాక్టర్ రాంబాబు పర్యవేక్షణలో అవయవాల కేటాయింపు పూర్తయింది. అవయవాల కేటాయింపు చేశారు. ఒక కిడ్నీ – అపోలో హాస్పిటల్స్, కాకినాడ మరో కిడ్నీ – ఎం.జి. ఎం. సెవెన్ హిల్స్ హాస్పిటల్స్, విశాఖపట్నం లివర్ – అపోలో హాస్పిటల్స్, విశాఖపట్నం 30వ తేదీ రాత్రి 10 గంటలకు అవయవాల సర్జరీ ప్రారంభమై, అర్ధరాత్రి 12 గంటలకు కిడ్నీ, లివర్ విజయవంతంగా విశాఖపట్నంకు తరలించబడ్డాయి. కాకినాడలోని కిడ్నీ ఒకరు అవసరమున్న రోగికి విజయవంతంగా అమర్చబడినట్లు వెల్లడైంది. ఈ ఆపరేషన్‌ను డాక్టర్ జి.వి. రావు నేత ృత్వంలో డాక్టర్ కరుణాకర్ రెడ్డి, డాక్టర్ అనిల్ (నెఫ్రాలజీ), డాక్టర్ శర్మిష' పాణిగ్రాహి, డాక్టర్ సందీప్ (అనస్థీషియా), మరియు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఛటర్జీ కలిసి విజయవంతంగా నిర్వహించారు. అపోలో సి.ఓ.ఓ డాక్టర్ గణేష్ ఆడికి ఈ బృందాన్ని అభినందించారు. విశాఖకు అవయవాలను వేగంగా చేరవేసేందుకు జిల్లా పోలీస్ అధికారి జి. బిందుమాధవ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ విభాగం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడంతో రవాణా సాఫీగా పూర్తయింది. కంటి దానం కూడా పద్మజ కంటి మణులను బాదాం ఐ బ్యాంక్‌కు అప్పగించారు. పద్మజ కుటుంబ సభ్యులు భర్త, కుమారుడు, కుమార్తె ఈ మహత్తరమైన అవయవదాన నిర్ణయానికి అపోలో సి.ఓ.ఓ డాక్టర్ గణేష్, వైద్యులు, సిబ్బంది అభినందించారు.

# హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి : మురళి రెడ్డి



**గూడూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భగా దేశం మొత్తం హిందూ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా గూడూరు నగరం నందు జనవరి 3వ తేదీన డాక్టర్ సి.ఆర్ రెడ్డి కళ్యాణ మండపంనందు హిందూ సమ్మేళనం జరగనున్న కార్యక్రమానికి పట్నంలోని ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలోని పట్టణ ప్రధాని విధులైన ముత్యాల పేట రాజా వీధి గాంధీభవన్ సెంటర్ సంఘం థియేటర్ సెంటర్ హాస్పిటల్ రోడ్డు కుమార్ వీధుల్లో ఉన్న వ్యాపారస్తులకు జనసమూహం ఉండే ప్రదేశాల్లో హిందూ సమ్మేళన కరపత్రాలను పంపిణీ చేస్తూ విరివిగా తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా విశ్వహిందూ ఆర్ఎస్ఎస్ నాయకులు మాట్లాడుతూ హిందూ సంఘటితం కోసం 100 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడు కలు జరుపుకోవడం ఆనందం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూజ్యులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారత స్వామి వచ్చి ఆశీర్వచనం ఇస్తారన్నారు. గూడూరు నగర పరిసర ప్రాంత హిందువులందరూ ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల పంపిణీలో ఆర్ఎస్ఎస్ ప్రముఖులు ప్రసాద్ రెడ్డి, సనత్ రెడ్డి, రాజేష్, రవీంద్రనాథ్ రెడ్డి, కామేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు మురళి రెడ్డి, సమరసత వెంకటేశ్వర్లు, నగర బీజేపీ అధ్యక్షులు కే దయాకర్, బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

# ఎంత దాచేస్తున్నా బాలయ్యే గుర్తొస్తున్నాడుగా?



రీమేక్..కోవిడ్ తరువాత ఈ పేరు వింటేనే హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్ భయపడుతున్నారు. కోవిడ్ కారణంగా ఓటీటీ ప్లాట్ ఫామ్‌లు అందుబాటులోకి వచ్చేశాయి. వాటి వల్ల ఇతర భాషల సినిమాలు కూడా తెలుగులోకి అనువాదం అవుతున్నాయి. దీంతో ప్రేక్షకులే కాకుండా హీరోలు, మేకర్స్ రీమేక్‌ల జోలికి వెళ్లడం లేదు. కారణం అప్పటికే ఆయా సినిమాలు ఓటీటీల్లోకి వచ్చేసి ప్రేక్షకులు చూసేస్తుండటమే. ఒక వేళ కొన్ని సినిమాలు తెలుగులో డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ కాకపోయినా వాటికి సంబంధించిన విషయాలు సోషల్ మీడియా ద్వారా తెలియడంతో ప్రేక్షకులు రీమేక్‌లపై ఆసక్తి చూపించడం లేదు. దీనికి నిదర్శనమే తెలుగులో సూపర్ హిట్‌లుగా నిలిచి హిందీలో రీమేక్ అయిన హిట్, అల వైకుంఠపురములో..., మలయాళ హిట్ అయి తెలుగులో రీమేక్ అయిన గాడ్ ఫాదర్ చిత్రాలు. దీంతో మేకర్స్ ఈ రోజుల్లో రీమేక్‌లు చేసే సాహసం చేయడం లేదు.

ప్రేక్షకులలో రీమేక్‌లపై ఆసక్తి తగ్గిపోవడంతో మేకర్స్ కూడా వాటి గురించి చెప్పుకోవడానికి ఇష్టపడటం లేదు. కారణం ఓపెనింగ్స్‌పై ప్రభావం పడుతుందనే భయం వారిని వెంటాడటమే. ఇప్పుడు ఇదే భయం కారణంగా జన నాయగన్ మేకర్స్ తమ సినిమా ఒరిజినల్ అని చెప్పుకుం టున్నారా? అన్నది ఆసక్తికరంగా మారింది. తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ కథానాయకుడిగా నటిస్తున్న చివరి సినిమా జన నాయగన్. హెచ్. వినోద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని తెలుగులో జన నాయకుడు పేరుతో భారీ స్థాయిలో రిలీజ్‌చేస్తున్నారు. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుండగా, ప్రేమలు ఫేమ్ మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. బిజినెస్ పరంగా ఇప్పటికే సంచలనాలు సృష్టిస్తున్న ఈ మూవీ జనవరి 9న రిలీజ్ కాబోతోంది. సినిమా ప్రారంభం నుంచే ఇది నందమూరి బాలకృష్ణ నటించి తెలుగు సూపర్ హిట్ ఫిల్మ్ భగవంత్ కేసరి రీమేక్ అనే ప్రచారం జోరందుకుంది. జన నాయగన్ మూవీని భగవంత్ కేసరి పాయింట్ ఆధారంగానే తెరకెక్కించారు. కానీ ఆ విషయాన్ని మాత్రం మేకర్స్, డైరెక్టర్ హెచ్ వినోద్ మాత్రం అంగీకరించడం లేదు. ఇది తెలుగు సినిమా రీమేక్ కాదని గానీ, అవునని గానీ తాను చెప్పలేనని, అయితే ఇది దళపతి విజయ్ సినిమా అని మాత్రం చెప్పగలనని స్మార్ట్‌గా వ్యవహరిస్తున్నాడు. భగవంత్ కేసరి దర్శకుడు అనిల్ రావిపూడిని అడిగినా ఇది విజయ్ సినిమా అని, తన పాయింట్‌తో సినిమా చేశారా? లేదా అన్నది సినిమా రిలీజ్ తరువాతే అర్థమవుతుందని చెబుతున్నాడు. అంటే ఇద్దరి మాటలని బట్టి చూస్తే విజయ్ జన నాయకుడు పక్కా భగవంత్ కేసరి రీమేక్ అని స్పష్టమవుతోంది. అయితే అదే కథని భారీ స్కేల్‌లో మరింత ప్రభావ వంతంగా విజయ్ ఇమేజ్‌కు తగ్గట్టుగా మలిచి ఉంటారనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ప్రోమోలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేయడంతో విజయ్ జన నాయకుడుపై సర్వత్రా ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఈ టాక్ సినిమా ఓపెనింగ్స్‌పై ప్రభావాన్ని చూపిస్తుందా? లేక విజయ్ క్రేజ్ ముందు తేలిపోతుందా? అన్నది జనవరి 9 వరకు వేచి చూడాల్సిందే.

# స్పిరిట్ ఫస్ట్ లుక్.. తెరపైకి దీపికా వివాదం



చిత్ర పరిశ్రమలో రాంగోపాల్ వర్మ తర్వాత అదే రేంజిలో పాపులారిటీ సంపాదించుకున్న డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. స్ట్రైట్ ఫార్వర్డ్ గా తనకు అనిపించింది చెబుతూ అందరి దృష్టిని ఆకర్షించిన ఈయన అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాలతో సంచలనం సృష్టించారు. అలాంటి ఈయన తాజాగా దర్శకత్వం వహిస్తున్న చిత్రం స్పిరిట్. రెబల్ స్టార్ ప్రభాస్‌తో ఒక వినూత్నమైన కథను రూపొందించబోతున్నారు. అటు ప్రభాస్ కూడా తన కెరియర్‌లో తొలిసారి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా అప్డేట్స్ కోసం ఎంతో కాలంగా అభిమానులు ఎదురు చూస్తూ ఉండగా.. నూతన సంవత్సరం సందర్భంగా అర్ధరాత్రి ఈ సినిమా నుండి ప్రభాస్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. అయితే ఈ పోస్టర్ అభిమానులలో కొత్త ఉత్సాహాన్ని నింపినప్పటికీ సోషల్ మీడియాలో విమర్శలు ఎదుర్కొంటుంది. ముఖ్యంగా దీపిక వివాదాన్ని తెరపైకి తీసుకురావడం సంచలనంగా మారింది.. ఇంకొంతమంది సందీప్ రెడ్డి వంగాకు అండగా నిలుస్తున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. న్యూ ఇయర్ సందరరేగా విడుదల చేసిన ప్రభాస్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రభాస్ బేర్ బాడీతో.. ఒంటినిండా గాయాలతో ఒక చేతిలో మందు సీసా.. మరొకవైపు ఎదురుగా త్రిప్తి డిమ్రి సిగరెట్ వెలిగిస్తున్నట్టు ఒక ఫస్ట్ లుక్ పోస్టర్ ను షేర్ చేశారు. ఇకపోతే ఈ పోస్టర్లో సంభాషణలు లేకపోయినా.. కథలో త్రిప్తి పాత్రకు బలమైన ప్రాముఖ్యత ఇస్తున్నట్లు పోస్టర్ చూస్తుంటే మనకు స్పష్టంగా అనిపిస్తుంది. అయితే ఇప్పుడు ఈ పోస్టర్ సోషల్ మీడియాలో సంచలనంగా మారింది.

కారణం ఏమిటంటే సాధారణంగా పాన్ ఇండియా స్టార్ హీరోల చిత్రాల ఫస్ట్ లుక్ పోస్టర్లు ఎక్కువగా హీరోపై మాత్రమే దృష్టి పెడతాయి. కానీ స్పిరిట్‌లో మొదటి రివీల్‌లోనే హీరోయిన్ కూడా కనిపించే విధంగా.. హీరోయిన్ కి కూడా ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇవ్వడం చూసి.. స్త్రీ పాత్ర అలంకారమైనది కాదు అని.. కథనాన్ని నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ పోస్టర్ నిరూపించింది అంటూ సందీప్ రెడ్డి వంగాపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఇదే సమయంలో దీపిక వివాదాన్ని కూడా తెరపైకి తీసుకొస్తూ ఉండడం గమనార్హం. ముఖ్యంగా హీరోయిన్స్‌కి అంత ప్రాముఖ్యత ఇస్తున్నప్పుడు దీపికాకు ఎందుకు అన్యాయం చేశారు అని ఆమె అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మరికొంతమంది యానిమల్ సినిమాలో త్రిప్తికి అంత పాధాన్నత ఇచ్చిన ఈయన.. మరోసారి స్పిరిట్ మూవీలో కూడా ఆమెకు బలమైన పాత్ర కల్పించారు. అయితే ఎందుకు ఆమెకే అంత ప్రాముఖ్యత ఇస్తున్నారు అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. అంతేకాదు త్రిప్తిని మీ సినిమాలో తీసుకోవాలనుకున్నప్పుడు.. దీపికాను ఎందుకు టార్గెట్‌గా చేసి ఆమెను విమర్శలపాలు చేశారు అంటూ కూడా సందీప్ రెడ్డి వంగాపై ఆమె అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు మరికొంతమంది ఏకంగా ఈ పోస్టర్ కాపీ అంటూ భారీ ట్రోల్స్ చేస్తున్నారు.మహేష్ బాబు అతిథి సినిమాలోని మహేష్ బాబు లుక్కుని గుర్తు చేస్తోంది అంటూ ఆ రెండు ఫోటోలను ఒకచోట చేర్చి మరీ ఇది కాపీ అంటూ కొంతమంది నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఇలా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ పోస్టర్ ఇప్పుడు ఇలాంటి విమర్శలు ఎదుర్కోవడం సంచలనంగా మారింది.

# అనిల్‌కు దిమ్మ తిరిగేలా చేసిన నయన్



సినిమాల్ని ప్రమోట్ చేయడం డైరెక్టర్ అనిల్ రావిపూడి రూటే సపరేట్. సినిమాల సక్సెస్ విషయంలోనే కాకుండా వాటిని ప్రమోట్ చేసే విధానంలో కూడా రాజమౌళి తర్వాత అనిలే కనిపిస్తారు. తన సినిమాలను ఆడియన్స్‌లోకి తీసుకెళ్లడానికి అనిల్ చేసే ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. ఒక విధంగా చెప్పాలంటే టాలీవుడ్‌లో పబ్లిసిటీ ట్రెండ్ ను కూడా అనిల్ మార్చారనే చెప్పాలి. అనిల్‌ను చూసి ఎంతో మంది అతని దారిలోనే ప్రయత్నించి తమ సినిమాలను ప్రమోట్ చేసే ప్రయత్నాలు కూడా చేశారు.

అలాంటి అనిల్ ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా మన శంకరవరప్రసాద్ గారు అనే సినిమా చేసిన సంగతి తెలిసిందే. సంక్రాంతి కానుకగా రిలీజ్ అవనున్న ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. నయనతారను రంగంలోకి దించిన అనిల్ అయితే ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనిల్ మరింత కొత్తగా ట్రై చేస్తున్నారు. సినిమా ప్రమోషన్స్ అంటే దూరంగా ఉండే నయనతారతో ఓ వీడియో చేయించి సినిమాను మొదలుపెట్టిన అనిల్, ఇప్పుడు మూవీ ప్రమోషన్స్‌కు కూడా ఆమెను రంగంలోకి దించారు. తాజాగా ఈ సినిమా నుంచి న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో అందరినీ ఆశ్చర్యపరుస్తూ నయనతారే అనిల్‌ను ప్రమోషన్స్ చేస్తానని అడగడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఏంటి అనిల్ అప్పుడెప్పుడో మూవీ స్టార్టింగ్‌లో ఓ ప్రమోషనల్ వీడియో చేశావు, ఇప్పుడు సినిమా అయిపోయింది మరేమీ లేవా అని నయనతార అనిల్‌ను అడగ్గాను, ఆ మాటకు అతను కళ్లు తిరిగి పడిపోయినట్టు యాక్ట్ చేసి, అసలు మీ అంతట మీరు ప్రమోషన్ అని అడగటమే పెద్ద ప్రమోషన్ అని, మీరు సినిమా జనవరి 12న రిలీజ్ అని అనౌన్స్ చేస్తే చాలని చెప్పడంతో అనిల్ చెప్పినట్టే చెప్పిన నయన్, తర్వాత హాలో మాస్టారూ కెమెరా కొంచెం రైట్ టర్నింగ్ ఇచ్చుకోండమ్మా అని చెప్పడం, పక్కన అనిల్ రావడం, ఇద్దరూ కలిసి సంక్రాంతికి రఫ్ఫాడిద్దాం అనడం అంతా బావుంది. ఈ వీడియోను నెటిజన్లు తెగ షేర్ చేస్తుండగా, ఇకపై సినిమా నుంచి రోజుకో అప్డేట్ ఉంటుందని మేకర్స్ ఈ సందర్భంగా అనౌన్స్ చేశారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# ప్రభాస్ అందరి డైట్ పాడు చేస్తాడు..కానీ






మరొకవైపు మంచి మనసున్న రాజుగా పేరు దక్కించుకున్నారు. అవసరమైన వారికి సహాయం అందిస్తూనే.. తనతో పని చేసేవారికి అతిథి మర్యాదలతో ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. ఇకపోతే ప్రస్తుతం ప్రభాస్ అందరి డైట్ పాడు చేస్తాడు అంటూ ప్రముఖ హీరోయిన్ నిధి అగర్వాల్ తో పాటు గతంలో కూడా చాలామంది హీరోయిన్స్ కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. అతిథి మర్యాదలతో అందరినీ సత్కరించే ప్రభాస్‌పై హీరోయిన్స్ ఎందుకు ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారు అనే విషయం ఇప్పుడు చూద్దాం.. పాన్ ఇండియా స్టార్ హీరోగా పేరు సొంతం చేసుకున్న ప్రభాస్ రూట్ సపరేట్ అని అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఆయనతో కలిసి పనిచేసిన ఏ ఒక్కరైనా సరే ఆయన గురించి మాట్లాడాల్సి వస్తే.. ఖచ్చితంగా ఆయన ఇచ్చే ఆతిథ్యం గురించే మాట్లాడుతారు. ప్రభాస్ తనతో పని చేసే ప్రతి ఒక్కరికి కూడా ప్రత్యేకంగా తన ఇంటి నుండి భోజనాన్ని పంపించి వారిని ఆశ్చర్యపరచడమే కాకుండా వారంతా కడుపు పగిలిపోయేలా ఫుడ్డు పెట్టి చంపేస్తాడు అంటూ ఆయన ఇచ్చిన ఆతిథ్యాన్ని సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ.. ప్రభాస్‌పై ప్రశంసలు కురిపిస్తూ ఉంటారు. వాస్తవానికి ప్రభాస్ ఇచ్చే విందు భోజనం అంటే కచ్చితంగా కనీసం 10 రకాల వంటలైనా ఉండాల్సిందే. అంతలా తన చుట్టూ ఉండే వారికి ఇలా భోజనం పెట్టి సంతోష పరుస్తూ ఉంటారు.అలా ఇప్పటికే ఈయనతో పని చేసిన ఎంతోమంది నటీనటులు ఈ విషయాలపై స్పందించారు. ఇప్పుడు ది రాజా కూడా ప్రభాస్ పై ఊహించని కామెంట్లు చేసింది. ముఖ్యంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభాస్ ఇతరుల డైట్ పాడు చేయడంలో ముందుంటాడు అంటూ సరదాగా కామెంట్లు చేసింది. ప్రస్తుతం సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ కార్యక్రమాల్లో జోరుగా పాల్గొంటున్న నిధి అగర్వాల్‌కి ప్రభాస్ ఆహారపు అలవాట్ల గురించి ప్రశ్న ఎదురైంది. దానికి ఆమె మాట్లాడుతూ.. ప్రభాస్ ఎప్పుడు కూడా ఆరోగ్యకరమైన ఫుడ్‌ను మాత్రమే తీసుకుంటాడు. ముఖ్యంగా ఆయన ఆహారం విషయంలో క్రమశిక్షణ పాటిస్తాడు. రాజా సాబ్ సెట్‌లో ఏ రోజు కూడా రైస్, ఇతర ఐటమ్స్ ఆయన తినడం నేను చూడనే లేదు. కేవలం పండ్లు మాత్రమే తీసుకుంటాడు. ఈ సినిమాలో తన పాత్రకు తగ్గట్టుగా బరువు తగ్గాల్సిన అవసరం ఉంది. అందుకే స్ట్రిక్ట్ డైట్ మెయింటైన్ చేస్తున్నాడు. ముఖ్యంగా లిమిట్ లెస్ ఫుడ్ పెట్టే ప్రభాస్ అందరి డైట్ పాడుచేసి తాను మాత్రం స్ట్రిక్ట్‌గా డైట్ మెయింటైన్ చేస్తాడు అంటూ నిధి కామెంట్లు చేసింది. మొత్తానికి అయితే ప్రభాస్ డైట్ ఏ రేంజ్‌లో ఫాలో అవుతారో చెప్పకనే చెప్పేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం నిధి చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఇక ప్రభాస్, నిధి అగర్వాల్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమా జనవరి 9న సంక్రాంతి సందరరేగా విడుదల కాబోతోంది. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

# ఘనంగా డిప్యూటీ డైరెక్టర్ నాగార్జునకు ఆత్మీయ వీడ్కోలు



**కాకినాడ, (రాజధాని వార్తలు):** సమాచార పౌర సంబంధశాఖలో వివిధ హోదాల్లో ప్రజలకు సమాచార సేవలు, మీడియాకు సంక్షేమ కార్యక్రమాలు అందించే అవకాశం తనకు లభించిన అదృష్ట మని, వృత్తిపరంగా ఎనలేని సంతృప్తి నిచ్చిందని ఆశాఖ విశ్రాంత డిప్యూటీ డైరక్టర్ డి.నాగార్జున తెలిపారు. బుధవారం పదవీ విరమణ చేసిన సమాచార పౌర సంబంధశాఖ, డిప్యూటీ డైరక్టర్, కాకినాడ డి.నాగార్జునను స్థానిక రామారావు పేటలోని జడ్పీ కళ్యాణ మండపంలో సమాచార శాఖ సిబ్బంది, మీడియా ప్రతి నిధులు, జిల్లా అధికారులు, బంధుమిత్రులు ఘనంగా సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, పశుసంవర్థక శాఖ జెడి కృష్ణారావు, డిఈఓ పిల్లి రమేష్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి శోభారాణి, ఎల్డియం సిహెచ్ఎస్వి ప్రసాద్, తూనికల కొలతలు డిసి జనార్థనరావు, డ్వామా ఎపిడి ఎం.భానుప్రకాష్ పలువులు జిల్లా అధికారులు హాజరై పదవీ విరమణ చేసిన డిడి నాగార్జున చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మల్లిబాబు మాట్లాడుతూ సౌమ్యం, స్నేహశీలతలకు మారుపేరుగా నిలిచి మీడియాకు, జిల్లా యంత్రాంగానికి డిడి నాగార్జున తలలో నాల్కలా నిలిచి సమర్థవంతమైన సేవలు అందించారన్నారు. తన అపార అనుభవం, అవగాహనలతో సమజానికి సేవలు కొనసాగించాలని కోరారు. మీడియా ప్రతినిధులు టి.మధుసూధన రావు, ఎస్.శివ న్నారాయణరెడ్డి, పిఎస్ఎం.కృష్ణంరాజు, బిఎవన్ వర్మ, ఎంవి శివరామకృష్ణ, బొడ్డు వెంకటరమణ తదితరులు ఆయన మీడియాకు అందించిన నిరుపమాన సేవలకు ధన్యవాదాలు తెలియజేశారు. తాను నిర్వహించిన పదవులను విలువలు, నిబద్ధతలుతో సమర్థవంతంగా నిర్వహించి వాటికి వన్నె తెచ్చారని, తోటి అధికారులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని ఆయన మిత్రులు, ఆప్తులు కొనియాడారు. సమాచార శాఖ అధికారులు డిఐపిఆర్ఓ, తూగోజిల్లా కె.లక్ష్మీనారాయణ, ఎఈఐఈ సి.బాబూ రావు, డివి జనల్ పిఆర్ఓలు పి.రవి, ఎంఎల్ఆచారి, ఎవిసూపర్ వైజర్లు శ్రీనివాస నెహ్రూ, జి.డి.రాజు, జోన్-1,2 జిల్లాలలో పనిచేస్తున్న, విశ్రాంత సమాచార శాఖ సిబ్బంది పదవీ విరమణ చేసిన డిడి నాగార్జునతో తమ అనుబంధాలను అందరితో పంచుకుని, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన డిడి నాగార్జున సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, బంధుమిత్రులు తనకు అం దించిన ఆత్మీయ సత్కారానికి ధన్యవాదాలు తెలియజేసారు. అందరి సహాయసహకారాలతో సమాచార శాఖలో వివిధ భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలిగానని తెలియజేశారు. ప్రజలకు, మీడియాకు సన్నిహితంగా సేవలు అందించే అవకాశం సమచార శాఖ ద్వారా తనకు లభించిందని, ఉద్యోగ ప్రస్థానం మధుర జ్ఞాపకాలను నింపిందన్నారు. తనకు అండగా నిలిచి ప్రోత్సహించిన జిల్లా కలెక్టరు, జిల్లా అధికారులు, సమాచార శాఖ ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది, మీడియా మిత్రులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్.కె.బి.అహ్మద్, పీఆర్ఓ ఎస్.అజయ్, టైపిస్ట్ కె.భారతి, జూనియర్ అసిస్టెంట్ ఆర్ఎస్. కుమార్, రికార్డు అసిస్టెంట్ టి.వెంకటేశ్వరరావు, ఫోటో గ్రాఫర్ సీహెచ్. నరేశ్ బాబు, వీడియోగ్రాఫర్ ఐ.నాగార్జున ఇతర సిబ్బంది జె.సతీష్ బాబు, కె.గోపి, కె.లక్ష్మి, డీ.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం బబిత విజయనగరం సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేసినారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించినారు. వీరికి పలు చట్టాలపై అవగాహన కల్పించినారు. ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని తెలియజేశారు. ఆ విధంగా ఖైదీల పట్ల వివక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆ విషయమై జైలు సూపర్డెంట్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేశారు. జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు. జైల్ క్లినిక్‌లను సందర్శించే న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ఖైదీల వివరాలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు ఖైదీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేర ప్రవృత్తిని విడనాడాలని మారుమనస్సు పొంది మంచి పౌరులుగా మెలగాలని హితవు పలికారు. సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి బి అప్పల స్వామి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణ ప్రసాద్, సబ్ జైలు సూపరింటెండెంట్ కే ఎస్ ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి దేవాలయాన్ని సందర్శించిన కోలగట్ల



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ధనుర్మాస ద్వాదశి సంద ర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నం రాజుపేట గ్రామంలో వేంచేసియున్న వేణుగోపాలస్వామి దేవాలయాన్ని అల్లుడు ఈశ్వర్ కౌశిక్, కుమార్తె శ్రావణిలతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వీరికి సాదర స్వాగతం పలికారు. అనం తరం వేద పండితుల మంత్ర తోరణాల మధ్య వేణుగోపాల స్వామికి ప్రత్యేక హారతులు, పూజలు నిర్వహించి, వేణుగోపాల స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ రవిచంద్ర, వైసిపి ముఖ్య నాయకులు బాల బ్రహ్మారెడ్డి, యువజన విభాగ నాయ కులు భార్గవ్, దుర్గా, ఉమా, 29వ డివిజన్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజేతలను అభినందించిన కోలగట్ల



**విజయనగరం, (రాజధాని వార్తలు):** డిసెంబర్ 28న చెన్నై నగరంలో ఘనంగా నిర్వహించిన సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ కాంపిటీషన్లో విజయనగరం జిల్లాకు చెందిన క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. విజయం సాధించిన క్రీడాకారులను తన స్వగృహంలో ప్రత్యేకంగా అభినందించారు. 80 కేజీల కేటగిరీలో బ్రాంజ్ మెడల్ సాధించి జాతీయ స్థాయిలో తన సత్తా చాటిన విజయనగరం చెందిన ఎస్.కె. సుభాన్, జి.రమేష్ 55 కేజీల కేటగిరీలో నాలుగవ స్థానం మరియు జూనియర్ విభాగంలో ఆరవ స్థానం సాధించి ప్రశంసలు అందుకున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయనగరం పేరు మార్మోగేలా కృషి చేసిన క్రీడాకారుల పట్టుదల, శ్రమ ప్రశంసనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో విజయనగరం జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కనకల కృష్ణ, సెక్రటరీ బైక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అవసరాల కోసం బుచ్చి పట్టణ మాస్టర్ ప్లాన్: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రస్తుత అవసరాలకు మాత్రమే కాకుండా, రానున్న 20 – 30 సంవత్సరాలలో జనాభా పెరుగుదల, పట్టణ విస్తరణను దృష్టిలో మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నుడా అధికారులకు సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణాన్నిప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసేందుకై స్థానిక కెవిఆర్ కళ్యాణ మండపంలో నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) మరియు బుచ్చి మున్సిపల్ అధికారులు నిర్వహించిన అభిప్రాయ సేకరణలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలకు భంగం కల్గకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణాన్ని ప్రణాళి కాబద్ధంగా అభివృద్ధి చెందేలా మాస్టర్ ప్లాన్ వుండాలనన్నారు. పెరుగుతున్న జనాభా పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకొని భవిషత్ అవసరాలకు అనుగుణంగా ఉండేలా వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అధికారులకు సూచించారు. అన్ని వర్గాల వారిని సమన్వయం చేసుకొని మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని ఆమె అధికారులను కోరారు. తాగునీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, వ్యర్థాల నిర్వహణపై దీర్ఘకాలిక దృష్టితో ప్రణాళిక ఉండాలన్నారు. భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కనెక్టివిటీ, బైపాస్ రోడ్లు, జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలనన్నారు. పట్టణంలో పార్కులు, గ్రీన్ బెల్ట్, ఓపెన్ స్పేస్‌లకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకుంటూనే అభివృద్ధి జరగాలని సూచించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్లు, బస్ స్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలకు, ఇతర ప్రజా సదుపాయాలకు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కమీషనర్ డి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ ఛైర్మేన్లు, కౌన్సిలర్లు మరియు నుడా అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు పట్టాభిరామ్‌ను అభినందించిన అక్కరమాని



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షునిగా ఎన్నికైన చోడే వెంకట పట్టాభిరాంను బుధవారం రాష్ట్ర బీసీ సంఘం నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అతనికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేయడంలో చోడే పట్టాభిరామ్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను విజయ తీరాలకు చేర్చడంలో పట్టాభిరామ్ గట్టిగా కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. చోడే వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ అందరి సహకారంతో టీడీపీ పటిష్టానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బొట్టా వెంకట రమణ, తెలుగుదేశం జోనల్ మీడియా కన్వీనర్ బైరెడ్డి పోతనరెడ్డి, జీవీఎంసీ 17వ వార్డు టీడీపీ యువ నాయకుడు చిన్నపిల్లి నరేంద్ర రెడ్డి, జనసేన నాయకుడు గరికిన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# 2 నుంచి నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండల పరిధిలో రీసర్వే పూర్తైన గ్రామాలలో పాత పట్టాదారు పాస్ పుస్తకముల స్థానే రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని జనవరి 2వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్టు తహసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీతో పూర్తి అవుతుందన్నారు. సామర్లకోట మండలములోని ఆయా గ్రామములకు సంబంధించి రెవెన్యూ గ్రామసభల ద్వారా ప్రజాప్రతినిధుల సమక్షంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయబడతామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు పొందే సమయంలో లబ్ధిదారులు తప్పనిసరిగా హాజరై ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. వివరాల పరిశీలన అనంతరం పాత పట్టాదారు పాస్ పుస్తకాలు వెనక్కి తీసుకున్న తరువాత మాత్రమే వాటి స్థానములో కొత్త పట్టాదారు పాస్ పుస్తకములు ఇవ్వనున్నట్టు చెప్పారు. ఈ పంపిణీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు తలెత్తకుండా, పాస్ పుస్తకాలలోని వివరాలను వెబ్ ల్యాండ్ రికార్డులతో కంపేర్ చేసి ధృవీకరించుకొని, లబ్ధిదారుల నుంచి తగిన అంగీకార పత్రం కూడా తీసుకుని పంపిణీ చేయబడతామన్నారు. అర్హులైన రైతులు తమ గ్రామానికి సంబంధించి ప్రకటించిన తేదీలలో షెడ్యూల్ ప్రకారం హాజరై పట్టాదారు పాసు పుస్తకాలను స్వీకరించాలని ఆయన కోరారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా, అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిం చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కొత్త పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ పనస పాడు, గొంచాల, అచ్చంపేట, కొప్పవరం గ్రామములకు సంబంధించి జనవరి 2వ తేదిన పెద్దాపురం శాసన సభ్యుల క్యాంప్ కార్యాలయము, అచ్చంపేట నందు ప్రారభించడమవుతుందన్నారు. అదేవిధముగా మిగిలిన గ్రామములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కూడా అక్కడే ఎమ్మెల్యే చేతుల మీదుగా లాంఛనముగా ప్రారభించనున్నట్టు ఆయన చెప్పారు. తదుపరి ప్రతీ గ్రామములోనూ గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా పాస్ పుస్తకముల పంపిణీ కొనసాగుతుందన్నారు. ముందుగా నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు పెదబ్రహ్మాదేవం గ్రామంలో 3న, మామిళ్ళదొడ్డి, ఉండూరు గ్రామాల్లో 5న, పవర, చంద్రం పాలెం గ్రామాల్లో 6వ తేదీన, నవర, పి.వేమవరం గ్రామాల్లో 7న, వి.కె రాయపురం, బోయినపూడి గ్రామాల్లో 8న, మాధవపట్నం గ్రామంలో 9వ తేదీన జరగనున్నట్టు తహశీల్దార్ చెప్పారు.

# నానో యూరియాతో రైతులకు మేలు




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** నానో యూరియా, డిఏపి లతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని స్థానిక వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నిర్మలజ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని కాలంరాజుపేట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కజొన్న పంటలో ఎరువులు, చీడపీడల యాజమాన్య పద్ధతులపై పలు సూచనలు చేశారు. మొక్క జోన్నలో యూరియా, డిఎపి చల్లే స్థానంలో నానో యూరియా, నానో డిఏపి పిచికారీ చేసుకోవడం వల్ల పంటకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. అలాగే నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రైతుకు ఆర్థికంగా లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, వ్యవసాయ శాస్త్రవేత్త గోవిందమ్మ, వినయ్, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : యస్.పి. అజిత వేజెండ్ల

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియం నందు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై, వాకర్స్, సీనియర్ సిటిజన్స్‌కు కీలక సూచనలు చేసిన జిల్లా యస్.పి. ఆధునిక కాలంలో ఓ వైపు సాంకేతికత సరికొత్తపుంతలు తొక్కుతుంటే మరోవైపు సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడు తున్నారు. తక్కువ సమయంలో సులువుగా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశను సైబర్ నేరగాళ్లు అస్త్రంగా ఎంచుకుం టున్నారు. తస్మాత్ జాగ్రత్త. ప్రపంచంలో ఎవరికైనా ఏమీ ఊరికినే రావు.. ఎవరూ ఊరికే ఇవ్వరు అనే విషయం గ్రహించి, అందరూ అప్రమత్తంగా ఉండాలి. జిల్లా యస్.పి. సైబర్ నేరాలపై దాడుల వల్ల వ్యక్తిగతంగా, ఆర్థికంగా భారీ నష్టం వాటిల్లుతుందన్నారు. సోషల్ మీడియా వేదికగా వేధింపులకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టడం జరుగుతుంది. సామాజిక మాధ్యమాల ద్వారా మన వ్యక్తిగత వివరాలను తెలుసుకుని మన గోప్యతకు భంగం కలిగే విధంగా సైబర్ నేరగాళ్లు ప్రవర్తిస్తున్నారని అట్టి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని పరిచయం లేని వారితో సన్నిహితంగా ఉండరాదని పలు సూచనలు. సైబరు నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినపుడు ఎటువంటి సంకోచం, సందేహాలు పెట్టుకోకుండా వెంటనే ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావాలని సూచన. జిల్లాలో పోలీస్ యంత్రాంగం 24×7 అందుబాటులో







ఉన్నారు. పోలీసులను మీ కుటుంబ సభ్యులవలె భావించి మీ సమస్యలను తెలియపరచి పరిష్కరించుకోవాలని సూచించిన జిల్లా యస్.పి. అనంతరం జిల్లాలో జరిగిన పలు సైబర్ నేరాలను వివరించి, సైబర్ నేరాలు జరుగు విధానాలు, నివారణ చర్యలను అందరికీ అవగాహన కల్పించారు.

డిజిటల్ అరెస్ట్ మోసాలు:
CBI, ED, Customs, దర్యాప్తు సంస్థలు, ACB పోలీసు అధికారులు వీడియో కాల్స్ చేయరు. అసలు వీడియో కాల్స్ ద్వారా అరెస్టు చేయరు. ఫేక్ పోలీస్ / ఏసీబీ అధికారులుగా ఫోన్ చేసి బెదిరించి డబ్బులు వసూలు చేసే మోసాలు పెరుగు తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ ద్వారా డబ్బులు అడిగితే నమ్మవద్దని సూచన.

ఫేక్ లోన్ యాప్‌లు & ఫోటో మార్ఫింగ్:
లోన్ యాప్‌ల ద్వారా ఫోటోలు యాక్సెస్ చేసి మార్ఫింగ్ చేసి వేధింపులకు గురిచేస్తున్నారు. గుర్తింపు పొందిన బ్యాంకింగ్ యాప్‌లను మాత్రమే వినియోగించాలని హితవు.

అధిక రాబడి పెట్టుబడి మోసాలు:
సోషల్ మీడియా ద్వారా అధిక లాభాల పేరుతో జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన. సెబీ గుర్తింపు పొందిన ప్లాట్‌ఫామ్‌లలో మాత్రమే పెట్టుబడులు పెట్టాలని తెలిపారు.

OLX మోసాలు:
సైనికులు లేదా ప్రభుత్వ ఉద్యోగులుగా నటిస్తూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమని అడిగే మోసాలపై హెచ్చరిక.

వాట్సాప్ డిపి మోసాలు:
అధికారుల ఫోటోలను డిపిగా పెట్టుకొని అత్యవసర డబ్బులు అడిగే మెసేజ్‌లను ధృవీకరించకుండా నమ్మవద్దని సూచించారు.

ఏపికె ఫైల్స్ ప్రమాదం:
పీఎం కిసాన్, బ్యాంక్ రివార్డ్స్ పేరుతో వచ్చే ఏపికె లింక్‌లను క్లిక్ చేయవద్దని హెచ్చరిక.

సైబర్ నేరాలకు గురైతే:
సైబర్ నేరాలు ఇతర ఆన్లైన్ మోసాల బారిన పడిన వెంటనే 1930 కు లేదా NCRP Portal అయిన cybercrime.gov.in కు ఫిర్యాదు చేయాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్ / సైబర్ క్రైమ్ కార్యాలయాన్ని సంప్రదించాలని, తద్వారా సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి.తో పాటు అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సౌజన్య, టౌన్ ఇంచార్జ్ డిఎస్‌పి గిరిధర్, రూరల్ డిఎస్‌పి గట్టమనేని శ్రీనివాసరావు ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాస రావు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నలుబోలు బలరాం నాయుడు. సీనియర్ సిటిజన్స్, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. మస్తాన్ బాషా, కాలేజీ విద్యార్థులు, యువకులు, పోలీసు అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని ఎటువంటి పని చేయలేని స్థితిలో ఉన్నవారు. నిరాదరణకు గురైన అభాగ్యులను ఆదుకునేందుకే ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను అందిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం నగరంలోని 34వ వార్డు ప్రగతినగర్‌లోని మంచానికే పరిమితమైన ఉన్న రోగి సయ్యద్ జాన్‌బికు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ మొత్తం పదిహేను వేల రూపాయలను కలెక్టర్ అందజేశారు. అలాగే గౌతమి నగర్ పరిధిలోని దివ్యాంగుడు జమీర్‌కు ఆరు వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పెన్షన్లను అందించడం లాంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వ భాధ్యతగా భావించి అందజేస్తుందన్నారు. ఎటువంటి పని చేయలేని స్థితిలో ఉన్న వారిని, నిరాదరణకు గురైన అభాగ్యులను ఆదుకోవడం కోసమే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. నూతన సంవత్సరం రాక సందర్భంగా ఒక రోజు ముందుగానే పెన్షన్ అందజేయడంతో లబ్ధిదారులు ఆనందపరవసులయ్యారు.

# వేమిరెడ్డి దంపతులను కలిసిన జిల్లా పార్టీ అధ్యక్షులు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులను నూతనంగా నియమితులైన తెలుగుదేశం నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం నెల్లూరులోని విపిఆర్ నివాసానికి వచ్చినవారు.. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి సమర్ధవంతంగా కృషి చేయాలని, తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎంపీ వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిరువురికి అభినందనలు తెలిపారు.

# విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం - నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

## - అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో వీఎస్‌యూ వీసీ కీలక సమావేశం - అకడమిక్ క్యాలెండర్, పరీక్షల నిర్వహణపై దిశానిర్దేశం










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని అనుబంధ కళాశాలలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా ప్రమాణాలను మరింత మెరుగు పరచాలని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్, కరెస్పాండెంట్లతో ఆయన విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, రాబోయే సెమిస్టర్ పరీక్షలను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలని ప్రిన్సిపల్స్‌కు సూచించారు. కేవలం పుస్తక విజ్ఞానంతోనే కాకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటర్న్‌షిప్స్, ప్రాజెక్టులు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని స్పష్టం చేశారు. విద్యార్థులు మరియు అధ్యాపకుల హాజరును కచ్చితంగా అమలు చేయాలని, ఉపకార వేతనాల మంజూరులో హాజరు కీలకమని గుర్తు చేశారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం తరగతులు, పరీక్షలు సకాలంలో నిర్వహించే బాధ్యత ప్రిన్సిపల్స్‌దేనని వీసీ పేర్కొన్నారు. "అనుబంధ కళాశాలల సహకారంతోనే యూనివర్సిటీ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. విద్యార్థుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి" అని ఆయన తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్స్ పలు సమస్యలను వీసీ దృష్టికి తీసుకురాగా, నిబంధనల మేరకు వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ Dr K Suneetha, Principal Prof Ch Vijaya, Dr. M. Ussenaiah డీన్ , Dr M.Hanuma Reddy, Dr R. Madhumathi, పరీక్షల నియంత్రణ అధికారితో పాటు వివిధ అనుబంధ కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో నగరాభివృద్ధి : ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పి.నారాయణ, రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల సారధ్యంలో, అన్ని డివిజన్ల కార్పొరేటర్ల సహకారంతో, నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల పర్యవేక్షణలో నగరాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని కార్పొరేషన్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 118 మెయిన్ అజెండా, 53 సప్లిమెంటరీ అజెండా, 16 టేబుల్ అజెండాలుగా మొత్తం ప్రవేశపెట్టిన 187 తీర్మానాలను అజెండాగా ప్రకటించగా, అన్ని తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అజెండాలోని అన్ని అంశాలు నగరాభివృద్ధి ధ్యేయంగా రూపొందించబడినవని, నూతన పారిశుధ్య వాహనాల కొనుగోలు, ఉద్యోగస్తుల ప్రమోషన్లు తదితర అంశాలను కూడా అజెండాలో పొందుపరిచామని తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో ఎలాంటి వాగ్వాదాలు, గొడవలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకుని, ప్రతి ఒక్క కార్పొరేటర్ తన డివిజన్‌కు సంబంధించిన సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చేలా ప్రణాళిక బద్ధంగా సభను నిర్వహించామని మేయర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి లోకేష్‌ల ఉన్నత ఆలోచనలతో నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని మేయర్ తెలియజేశారు. కార్పొరేషన్ కమిషనర్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో పాటు నగర ప్రజలందరి సహకారంతో నెల్లూరు నగర పాలక సంస్థ ఉన్నతి సాధించేలా సమన్వయంగా కృషి చేస్తామని మేయర్ ఆకాంక్షించారు. సభలో కార్పొరేటర్లు తమ డివిజన్ల పరిధిలో ప్రస్తావించిన పారిశుధ్య నిర్వహణ, డ్రైను కాలువల పూడికతీత, దోమల నిర్మూలన, కుక్కలు, పందులు, పశువుల నియంత్రణతో పాటు స్థానిక సమస్యలను, వివిధ అంశాలను పరిష్కరించేందుకు కార్పొరేషన్ అధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్, కో ఆప్షన్ సభ్యులు జమీర్, వహీదా, నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కార్పొరేటర్లు, కమిషనర్ వై.ఓ నందన్, నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు గ్యాస్ సిలెండర్ల పంపిణి చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజావసరాలను గుర్తించేవాళ్లే నాయకులుగా రాణించగలరని అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని కెవిఆర్ కళ్యాణ మండపంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఆమె 40 మంది గిరిజన మహిళలకు ఆమె గ్యాస్ సిలెండర్లు మరియు స్టవ్‌లు అందచేశారు. అర్హులైన గిరిజన మహిళలను గుర్తించి వారికి కట్టెల పొయ్యిల నుంచి విముక్తి ప్రసాదించి ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ సిలెండర్లు ఇప్పించేందుకు కృషి చేసిన స్థానిక నాయకులు అమరేంద్రని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. స్థానిక టిడిపి నాయకులు అమరేంద్రని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన వున్న వ్యక్తిగా ఆమె అమరేంద్రని అభివర్ణించారు. బుచ్చిరెడ్డి పాళెం మండలానికి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనా పెట్టేందుకు స్థలం దొరకక అధికారులు అన్వేషిస్తుంటే మంజూరైన సబ్ స్టేషన్ ఎక్కడ రద్దయి పోతుందోనని తన పొలంలో స్థలం ఇచ్చి ఔదార్యం చాటుకున్నారని అమరేంద్రని అభినందించారు. కట్టెల పొయ్యిల మీద వంట చేసుకునేందుకు అవస్థలు పడుతున్న గిరిజన మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ సిలెండర్ల ఇప్పించడంలో చొరవ చూపిన అమరేంద్రని నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తాను తరచూ చెప్పినట్టు నాయకులు ప్రజలతో మమేకమై పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, బుచ్చి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు మరియు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# RAJADHANI CLASSIFIEDS Ad. Call

9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారి అవసరాలను తీర్చడమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి సర్కార్ పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్ పంపిణీ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమీషనర్ టి. నాగేంద్ర కుమార్‌తో కలసి గంటా నూకరాజు పాల్గొన్నారు. భీమిలి జోన్ 3వ డివిజన్ గొల్లలపాలెం, రెల్లివీధిలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఇరువురు చేతుల మీదుగా ఫించన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ఆర్థిక పరమైన ఇబ్బందులు రాష్ట్రంలో ఎన్ని ఎన్నప్పటికి ప్రజల కిచ్చిన మాటకు కట్టుబడి ఎక్కడా రాజీ పడకుండా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు హృదయ పూర్వక ధన్యవాదములు అని అన్నారు. ఒకపక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమం రెండు కళ్లుగా చేసుకొని పాలన సాగిస్తున్న కూటమి సర్కార్ రాష్ట్రంలో మరో ఇరవై ఏళ్ళు అధికారంలో ఉండాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్దిస్తున్నామని అన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు, మహిళలకు భద్రత, పిల్లలకు సంరక్షణ ప్రధాన అంశాలుగా పరిపాలన సాగుతుందని అన్నారు. రాష్ట్రంలో అందరూ బాగుండాలని, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్దిస్తూ ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అని గంటా నూకరాజు అన్నారు. జోనల్ కమీషనర్ టి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందుతున్నా, ఆర్థికంగా ఎంత సహకారం మనకు లభిస్తున్నా ఆరోగ్యం చాలా ముఖ్యమని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పరిశుభ్రమైన స్వచ్ఛమైన ఆహారాన్ని తీసుకోవడం మంచిదని అన్నారు. పారిశుధ్య కార్మికులు చెత్తసేకరణకు ఇంటింటికీ వస్తున్నారని వారికి అందించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై చెత్త వేయడం మానివేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, జలగదుగుల మురళి, నెక్కెళ్ళ వెంకటరావు, వియ్యపు పోతురాజు, కుప్పిల గురుమూర్తి, ఆవాల సూరిబాబు, అల్లిపిల్లి సతీష్, వియ్యపు నాయుడు, రేగాని శంకర్, ప్రభాకర్, సత్యన్నారాయణ రెడ్డి, నొల్లి సతీష్, రాజు, పీతల వెంకటరావు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలి

## - మండల పరిషత్ అభివృద్ధి అధికారి కెవి సూర్యనారాయణ

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** మండల పరిధిలో ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేసి గ్రామాల్లో పారిశుధ్య సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కెవి సూర్యనారాయణ అన్నారు. పెద్దాపురం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనిలో ప్రధానంగా గ్రామ పంచాయితీల్లో ఇంటి పన్నులు వసూళ్ల వేగవంతం చేయాలని, పారిశుధ్యములో భాగముగా డ్రెయిన్లు ఏర్పాటు, అవసరమైనచోట మేజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేయించాలని ఎంపిడివో ఆదేశించారు. ఇంకా గ్రామసచివాలయ సిబ్బంది ఆన్లైన్ హాజరు ఖచ్చితముగా నమోదు చేయాలని ఆదేశించారు. ఇంకా పలు అంశాలపై సిబ్బందికి ఎంపిడివో పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమములో ఎంజివో వై శ్రీహరి, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొడవలితో మహిళపై దాడి... దాడికి పాల్పడిన వ్యక్తి పరార్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణంలోని సత్యనారాయణపురంలో నివాసముంటున్న ఒక మహిళపై బుధవారం ఒక వ్యక్తి కొడవలితో దాడి చేసి పరారయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం రావు లక్ష్మి అనే మహిళ రైలులో పువ్వులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. ఆమె స్థానిక సామర్లకోట సత్యనారాయణ పురంలో ఒంట రిగా నివసిస్తుంది. అయితే రైల్వే స్టేషన్లో టీ అమ్ము కునే కాయ రాజా అనే వ్యక్తి లక్ష్మి ఇంటికి వచ్చి కొడవలితో లక్ష్మి కాళ్లు, చేతులపై కొయ్యడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఆమెను స్థానికులు సామర్ల కోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ సేవాదళ్ విభాగం అధ్యక్షుడిగా మంద రమేష్, ప్రధాన కార్యదర్శిగా శీలం శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నిక

**పాలకొల్లు, (రాజధాని వార్తలు):** చట్టసభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు 50% శాతం అమలు చేయాలని, బీసీ రక్షణ చట్టం వేంటనే అమలు చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ బిడ్డలకు ఫెంక్షన్ ఏర్పాటు చెయ్యాలి అని ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆర్.కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం పాలకొల్లులో నరసాపురం డివిజన్ అధ్యక్షులు. బూర బత్తుల రాంబాబు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ పాల్గొని ప్రసంగిస్తూ మన రాష్ట్రలో 139 బీసీ కులాలుగా ఉంటూ కూల వృత్తులు. చేతి వృత్తులు. సంచార జీవితాలు గడుపుతున్న దారిద్రరేఖకు దిగువున ఉన్న బీసీ కులలకు. చట్టసభలో 50 % రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని అని ఎన్నికల హామీ బీసీ రక్షణ చట్టం వేంటనే అమలు చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ బిడ్డలకు ఫెంక్షన్ ఏర్పాటు చెయ్యాలి అని కూటమి ప్రభుత్వంకి ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం



తరుపున కోరుతున్నాము అని గణేష్ భవాని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ముక్కా సత్యనారాయణ మాట్లాడుతూ జన గణనలో కుల గణన పారదర్శకంగా చెయ్యాలని స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల పెంచి. చట్ట భద్రత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరుకొండ సుబ్బారావు, కార్మిక విభాగ జిల్లా అధ్యక్షులు శిడగం రవి శేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు పొన్నమండ ముత్యాలరావు, వింజరపు శంకరం, కొప్పనాతి కృష్ణ మరియు వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan